విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, ఆగష్టు 2024

కనువిందు చేస్తున్న జలపాతం

విశాలాంధ్ర- అవుకు: గత రెండు రోజులుగా మండలంలోని కొండ మీద గ్రామాల్లో కురుస్తున్న భారీ వర్షాల వలన వస్తున్న జలపాతం పలు వురిని విశేషంగా ఆకట్టుకుంటుంది. కొండమీది గ్రామాలైన కునుకుంట్ల, ఉప్పల పాడు, జూనూతల, కొండమ నాయునిపల్లి, ఇస్రా నాయక్ తండ, మన్నే నాయక తండాలలో కురిసిన భారీ వర్షాలకు వంకలు వాగులు, పొంగి పొర్లడంతో అవుకు జలాశయంలోనికి ఎత్తిపోతల రూపంలో భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అవుకు జలాశయంలోనికి వస్తున్న ఈ జల పాతం చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. అవుకు తాడపత్రి ప్రధాన రహ దారిలో వెళ్లే ప్రయాణికులు ఈ జలపాతాలను వీక్షిస్తూ సంభ్రమా శ్చర్యాలకు గురవుతున్నారు. అవుకు జలాశయంలోనికి భారీగా ఎత్తి పోతల రూపంలో జలాశయంలోనికి వరద నీరు రావడం, జీఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా సీఎం లోనికి నీటిని విడుదల చేయడంతో అవుకు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టంతో జలకలను సంతరించుకుంది.

ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన ఇల్లు కూల్చివేత

- ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే చర్యలు

విశాలాంధ్ర - అవుకు: ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన ఇంటిని రెవెన్యూ, పోలీసు అధికారులు మంగళవారం కుల్చేశారు. మండలంలోని శివవరం గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి, తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి, నకిలీ పట్టా పుట్టించిన ఆ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు కుల్చేశారు. శివవరం గ్రామంలోని ప్రధాన రహదారి పక్కనే 631 సర్వే నెంబర్‌లో ఉన్న మహిళల మరుగుదొడ్డిని వ్యావర్ల చిన్న సుబ్బారెడ్డి ఆక్రమించి అప్పటి తహసీల్దార్‌గా ఉన్న పోతుల ప్రసాద్ బాబు సంతకాన్ని ఫోర్జరీ చేసి తన ఇంట్లో పనిచేస్తున్న గుత్తి లలితమ్మ పేరున నకిలీ పట్టా సృష్టించి, ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు డిప్యూటీ తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు వ్యావర్ల చిన్న సుబ్బారెడ్డిని, గుత్తి లలి తమ్మను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం అక్రమంగా నిర్మించిన ఇంటిని రెవెన్యూ, పోలీసు అధికారులు జెసిబి యంత్రం సహాయంతో కూల్చివేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా అవుకు బనగానపల్లి, నందివర్గం పోలీస్ స్టేషన్ల సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లి సిఐ మంజునాథ్ రెడ్డి, అవుకు నందివర్గం ఎస్ఐలు రాజారెడ్డి, బీటీ వెంకటసుబ్బయ్య, రెవెన్యూ అధికారులు ప్రసాద్ బాబు, ఆర్ఐ రాముడు, వీఆర్వో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దుండగులను బహిరంగంగా ఉరి తీయాలి : సీపీఐ

విశాలాంధ్ర -డోన్ : జూనియర్ డాక్టర్ అత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను బహిరంగంగా ఉరి తీయాలని సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏపి మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డోన్ పట్టణం లో సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేసి, కామంధుల దిష్టి బొమ్మ బొమ్మను దహనం చేశారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, వి.సుంకయ్యలు మాట్లా డుతూ రోజు రోజుకు దేశంలో అత్యాచారాలు, హత్యలు పెరిగి పోతున్నాయన్నారు. వైద్యం అందించే వైద్యులం కామాంధులు అత్యాచారం చేసి హత్య చేస్తున్నారని, ఇలాంటి వారిని నడిరోడ్డుపై ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే నిందితులకు శిక్షణబడే విధంగా చేస్తే ఇలాంటి ఘటనలు మరోసారి జరగవని అభిప్రాయపడ్డారు. మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శమీ బేగం, పట్టణ కార్యదర్శి నారాయణ మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, హుస్సేన్ పీరా, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రజాక్, రామ్మోహన్, సిద్దు, తిమ్మాపురం శాఖ కార్యదర్శి సురేష్, మహిళా సమైక్య లీడర్స్ అమృత రెడ్డి లక్ష్మీదేవి ఉమా షబానా తదితర విద్యార్థులలో పాల్గొన్నారు.

భారీ వర్షానికి గోడ కూలి ఒకరి మృతి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి మట్టి మిద్ద గోడ కూలి ఒకరు మృతి చెందారు. ఇద్దరికీ గాయాలయ్యాయి. పోలీసులు, రెవిన్యూ అధికారుల సమాచారం మేరకు వెలుగోడు గ్రామానికి చెందిన కుమ్మరి మద్దమ్మ (50) కుటుంబం రాత్రి తమ ఇంటిలో నిద్రిస్తుండగా రాత్రి భారీ వర్షం కురిసింది. ఆ వర్షనికి బాగా నానిన పాతగోడ ఒక్కసారిగా కూలడముతో నిద్రలోనే మద్దమ్మ మృతి చెందగా భర్త హనుమన్న తలకు, నడుముకు గాయాలు కాగా, కొడుకు రామాంజనేయులకు రెండు కళ్ళకు గాయాలయ్యాయి. గాయలైన వారిని వెలుగోడు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెలుగోడు పట్టణము లో విషాదం నెలకొంది.

రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినుల నిరసన

విశాలాంధ్ర - నంద్యాల : ఈ నెల 9న కలకత్తా ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటనపై మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినులు కొవ్వొత్తులతో నిరసన తెలిపి వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధరాణి, రామకృష్ణ కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, మహిళా వైద్యులు డాక్టర్ నర్మదా, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ సుష్మ, డాక్టర్ సునీత, డాక్టర్ తనూజ, డాక్టర్ స్ఫూర్తి, కళాశాల మహిళా అధ్యాపకులు లలితా సరస్వతి, కృష్ణవేణి, రమణమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చాగలమరి: మండలంలోని కదిరిపురం తండా గ్రామానికి చెందిన మూడే చిన్న బిక్కే నాయక్(80) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందాడు. ఎస్సై రమేష్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 15న బిక్కే నాయక్ అనారోగ్య సమస్యలతో మనస్థాపానికి గురై తన ఇంటిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకై కర్నూలు వైద్య శాలకు తరలించారు. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు ఆయన వివరించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డాక్టర్ల ఆందోళనకు సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: వారం రోజుల కిందట కలకత్తాలోని ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌ను అత్యాచారం చేసి, పాశవికంగా హత్య చేసిన సైకోలను కఠినంగా శిక్షించాలని ఏఐటీయుసి నంద్యాల పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలో జూనియర్స్ డాక్టర్స్ చేస్తున్న ఆందోళనకు ఏఐటీయుసి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్న మహిళా డాక్టర్ను అత్యాచార చేసి హత్య చేసిన వారిని బహిరంగంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్ట్‌లో విచారణ జరపాలని, డాక్టర్‌లకు ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. డాక్టర్స్ మద్దతు తెలిపిన వారిలో మద్దయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులుగా శివ కిరణ్

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులుగా మిడుతూరు శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్కూల్ కరస్పాండెంట్ శివ కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం విలేకరులకు తెలిపారు. నందికొట్కూరులోని నవనంది ఉన్నత పాఠశాల ఆవరణలో నంద్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారుల ఆధ్వర్యంలో అపుస్మా యూనిట్ ఎన్నిక జరిగిందనీ ఈ ఎన్నికల్లో మిడుతూరు గ్రామానికి చెందిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ హై స్కూల్ కరస్పాండెంట్ బింగి. శివ కిరణ్ అధ్యక్షులుగా నవనంది స్కూల్ బి.శ్రీధర్ కార్యదర్శిగా జీవన జ్యోతి స్కూల్ నుంచి శేషు ఫణి కోశాధికారిగా, స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నందికొట్కూరు నియోజకవర్గ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, నంద్యాల జిల్లా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాష్ట్ర మోడల్ స్కూల్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏపీ ఎంఎస్ ఎస్టియు నూతన జిల్లా అధ్యక్షుడు వై.గోవిందు అన్నారు. మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపల్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఏపీ ఎం ఎస్ ఎస్టియు జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎంపికైన గోవింద్ ను సిబ్బంది, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఈనెల 18న నంద్యాలలో జరిగిన ఏపీఎంఎస్ ఎస్టియు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నంద్యాల జిల్లా ఏపీ ఎమ్మెస్ ఎస్టీయూ నూతన అధ్యక్షునిగా కొలిమిగుండ్ల ఏపీ మోడల్ స్కూల్ ఇంగ్లీష్ అధ్యాపకుడు వై గోవిందును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ సిబ్బంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 010 పద్దు ద్వారా జీతాలు తీసుకోవడం ఎస్ టి యు టీం విశేషంగా కృషిచేసిందన్నారు. అందరి సహకారంతో మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారం కోసం యధా శక్తిగా కృషి చేస్తానని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాముడు, చంద్రసేనారెడ్డి, గుర్రప్ప, చారిస్, శివలింగారెడ్డి, దాదా, మధుసూదన్, ప్రసాద్, ప్రశాంతి, సరిత, స్వాతి, వరలక్ష్మి, అరుణ, చంద్రకళ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని ఆర్ఆర్ అకాడమీ క్రీడాకారులకు ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ మంగళవారం క్రికెట్ కిట్లు, క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. తర్వాత విద్యార్థులు ఉన్నతనమైన క్రీడాకారులుగా తయారవుతారన్నారు. ఆళ్లగడ్డలో ఆర్ఆర్ అకాడమీ వారు ఆరేళ్ల నుంచి 17 ఏళ్ల విద్యార్థులకు క్రికెట్, అథ్లెటిక్స్, ఫుట్బాల్, హ్యాండ్ బాల్, జూడో క్రీడాంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అందుకు క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కోచ్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర - నంది కొట్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఐ అనుబంధం రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ సుధాకర్ రెడ్డికి మరమ్మతులు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోనీ శేష శేనారెడ్డి నగర్, బైరెడ్డి నగర్ రోడ్లు సరిగా లేక వర్షాకాలంలో గుంతలు పడి రోడ్డుమీద వెళుతున్న వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురి అవుతున్నారన్నారు. ఎస్ఎస్ఆర్ నగర్‌లో సొసైటీ సందులో ఆటో కిందపడి డ్రైవర్‌కు ప్రమాదం జరిగిందని వెంటనే అక్కడ ఉన్న చుట్టుపక్కల వారు వెళ్లి లేపడంతో ప్రమాదం తప్పిందని, ఇవే కాకుండా పట్టణంలో అనేక సందులలో స్పీడ్ బ్రేకర్లు వేయడం వలన బైక్‌పై వెళ్లేవారు కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే పరిమితిలేని స్పీడ్ బ్రేకర్లను తొలగించాలన్నారు. వర్షాకాలం రావడంతో రోడ్లపై నీరు నిలబడి గుంతలు ఏర్పడిన చోట రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డ్రైనేజీ కాలువల్లో నీరు సరిగా లేకపోవడం వలన వర్షపు నీరు నిలబడి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వి.నాగరాజు కాటే పోగు సామన్న, ఈ భాస్కర్ గౌడ్, వి.సుధాకర్, మాబాష లక్ష్మన్న, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేడు భారత్ బంద్..

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నేడు భారత్ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు జేఏసీ నాయకులు మల్లె ఎలీషా, మురహరి మల్లయ్య, శీలం శేషు, పీ.కేశాలు ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ నాయకులు శీలయ్య, పాములపాడు నాయకులు అబ్రహం, అంకన్న, కొత్తపల్లి మండలం నాయకులు సగినాల సురేష్, కురుకుంద గ్రామ నాయకులు రామకృష్ణ, చిన్నయ్య, కృష్ణ, వెంకటేష పాల్గొన్నారు.

వైద్యురాలి సంఘటనపై విద్యార్థుల నిరసన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఈనెల 9న పశ్చిమ బెంగాల్లోని కలకత్తాలో ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం జరిపి హత్య చేసిన సంఘటనపై మంగళవారం ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కొవ్వొత్తులతో నిరసన తెలిపి వైద్యులకు సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివరామయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. సేవ్ ఇండియా సేవ్ వుమెన్ అనే నినాదాలతో క్లాస్ రూమ్ లో కొవ్వొత్తులు వెలిగించి కళాశాల బయట వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అమరావతి, డాక్టర్ గంగన్న, సుధారాణి, జయచంద్రుడు, సుబ్బయ్య, వెంకటేష్, కాశి విశ్వనాథ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బిఎల్ఓలకు ఓటర్లపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు గ్రామాలలో బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి సర్వే చేసి సమగ్ర నివేదికను తయారు చేయాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. వీఆర్వోలు, బిఎల్వోలు పాల్గొన్నారు.

సీఐ కలిసిన పాత్రికేయులు

విశాలాంధ్ర- నంది కొట్కూరు : నందికొట్కూరు రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యంను మంగళవారం విశాలాంధ్ర నంది కొట్కూరు ఇన్చార్జి ఆంజనేయులు, నందికొట్కూరు దిశా విలేఖరి పగడం జయరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొంతసేపు ముచ్చటించడం జరిగింది. సిఐకు విశాలాంధ్ర 2024 నూతన డైరీని అందజేయడం జరిగింది.

సీనియర్ టీడీపీ నాయకుడి మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్న వంగలి గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు వేమిరెడ్డి సంజీవ రెడ్డి (73) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహా రెడ్డి గ్రామానికి చేరుకోని ఆయన మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, నరేంద్ర రెడ్డి, నర్సిరెడ్డి, గురుశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

భూములు ఇస్తామని డబ్బులు వసూలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: విలువైన ప్రభుత్వ భూములు ఇస్తా మంటూ డబ్బులు వసూలు చేసిన వైసీపీ నాయకుడుపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు కోరారు. మంగళవారం మండలంలోని కనకాద్రిపల్లి గ్రామంలో గ్రామ వైసిపి నాయకుడు చేతిలో మోస పోయిన బాధిత మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన గుర్రమ్మ, నాగమ్మ, గౌరమ్మ, వడ్డే లక్ష్మీదేవి, కాసింబి,మహాలక్ష్మి, మహేశ్వరి, పుల్లమ్మ, రజిని, నాగ చిన్నమ్మ తదితర బాధిత మహిళలు మాట్లాడుతూ గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పెద్ద దస్తగిరి గత వైసిపి ప్రభుత్వ హయాంలో తమకు ప్రభుత్వ భూములు డీ-పట్టా రూపంలో ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. గ్రామంలో దాదాపు 85 మంది మహిళలు నుండి డబ్బులు వసూలు చేశారన్నారు. ఒక మహిళ నుండి రూ.5 వేల నుండి రూ.30 వేల వరకు వసూలు చేశారన్నారు. తామంతా నిరుపేదలమని, ఇటిక్యాల రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిని ఇస్తే సాగు చేసుకుని జీవనోపాధి పొందచ్చని ఆశతో డబ్బులు ఇచ్చామని తెలిపారు.

మంత్రిని కలిసిన ఉర్దూ డిప్యూటి ఇన్‌స్పెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో ఉర్దూ పాఠశాలల బలోపేతం చేయుటకు ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ పోస్టుకు నియమితులైన షేక్ హస్ముద్దిన్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా వారి కార్యాలయం నందు కలిశారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ తరుపున న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా విద్యా శాఖాధికారికి ధన్యవాదములు తెలిపారు. ఉర్దూ డీఐగా బాధ్యతలు చేపట్టిన షేక్ హస్ముద్దిన్‌ను ఆంధ్రప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ తరుపున అభినందనలు తెలిపారు. ఉర్దూ పాఠశాలలు, ఉర్దూ విద్యార్థులు, ఉర్దూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ పోస్టు షేక్ హస్ముద్దిన్ తెలిపారు.

రైతుల సాగునీటి సమస్యకు పరిష్కారం

- రైతుల మధ్య సయోధ్య కుదిర్చిన త్రీ మెన్ కమిటీ
- ఖరీఫ్ మాత్రమే నీటిని వాడుకోండి
- రెండు గ్రామాల రైతులు సమన్వయంతో ఉండాలి

విశాలాంధ్ర - మిడుతూరు : మండల పరిధిలోని రెండు గ్రామాల మధ్య తలెత్తిన సాగునీటిని వాడకంలో రైతులు ఘర్షణ వైనానికి త్రీ మెన్ కమిటీ ఆదేశంతో నీటి సమస్యకు చెక్ పెట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ప్రధాన సాగునీటి వనరైన మద్దిగుండం చెరువు రెండు గ్రామాల రైతుల మధ్య గత కొన్ని రోజులుగా వివాదం కొనసాగుతోంది. ఇటీవల నంద్యాలలో జరిగిన కలెక్టర్ ప్రజాదర్బార్‌లో ఆయకట్టు, నానాయకట్టు రైతులు పంట పొలాలకు నీరు అవసరమని కనెక్షన్లు తీయొద్దని చింతలపల్లె, సుంకేసుల గ్రామాలకు చెందిన రైతులు కలెక్టర్ రాజకుమారి గణియాకు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ త్రీ మెన్ కమిటిని ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం చూపుతామని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో మంగళవారం మండల కేంద్రమైన మిడుతూరులోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జలకనూరు, సుంకేసుల గ్రామాలకు చెందిన రైతులతో వేరువేరుగా త్రీ మెన్ కమిటీ చర్చలు జరిపారు. త్రీ మెన్ కమిటీ చేసిన ప్రతిపాదనలకు రైతులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా త్రీ మెన్ కమిటీపై ఏర్పాటు చేసిన సూపర్వైజర్ లు అయినా ఆత్మకూర్ ఆర్డీవో మిరియాల దాస్, ఆత్మకు డీఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ మూడు గ్రామాల్లో నెలకొన్న సాగునీటి వాడకం వివాదంపై కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు రైతులతో చర్చలు జరిపి, సాగునీటి సమస్యకు పరిష్కారం చూపమన్నారు. ఖరీఫ్‌కు మాత్రమే నీరు వాడుకుంటామని రెండవ పంట సాగు చేయమని ఆ రోజు పరిస్థితులను బట్టి అధికారులు ఆదేశాల మేరకు నడుచుకుంటామని రైతులు ఒప్పుకోవడం జరిగింది. నీటి తీరువా పనులను చెల్లించి ఇరిగేషన్ అధికారులకు సహకరిస్తామని రైతులు తెలిపారు. నీటిని వృధా కాకుండా తూములు రిపేర్ చేస్తామని ఇరిగేషన్ ఈఈ రఘు రామిరెడ్డి తెలిపారు. రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, మిడుతూరు ఎస్ఐ ఓబులేష్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ జయశంకర్, వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ శేఖర్, విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ కాంతి కుమార్, ఇరిగేషన్ ఏఈ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు

- అక్రమ ఇంటి నిర్మాణాలను తొలగించాలని ఆదేశాలు
- మంత్రి బీసీ ఆదేశాలతో పరిశీలన

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఇంటి నిర్మాణాలను చేపడు తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ఆర్డీవో మల్లి కార్జున రెడ్డి హెచ్చరించారు. చట్ట విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలను విక్ర యిస్తున్న వారిపై కాకుండా సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మంగళ వారం మండల కేంద్ర సమీపంలోని ఇటిక్యాల గ్రామ పరిధిలో వైఎస్సార్ కాలనీ ప్రాంతం సర్వే నెంబర్ 738లో ఆక్రమణకు గురైన విలువైన ప్రభుత్వ స్థలాలలో చేపట్టిన అక్రమ ఇంటి నిర్మా ణాలను తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, డిఐ ఓఎస్ వెంకట చెన్నయ్యలతో కలిసి ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లా డుతూ కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించు కొని ఇతరులకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పేదలు అక్రమార్కుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. అనుభవం పట్టా, డి పట్టా, ఎన్ఓసి, పన్ను రసీదు పేరిట ప్రభుత్వ స్థలాలపై ఇచ్చిన చెల్లవన్నారు. ప్రభుత్వమే నిబంధనల ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలను ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటూ ఇతరులకు ఇక్కరిస్తున్న అక్రమార్కులపైనే కాకుండా సహకరించే అధికారులపైనే చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పై పరిశీలనకు వచ్చానని,నివేదికను త్వరలోనే కలెక్టర్‌కి అందజేస్తానని తెలిపారు. వీరివెంట మండల సర్వే సరిత, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్ రెడ్డి, వీఆర్వోలు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల అవకతవకలపై సమగ్ర విచారణ చేయాలి

- తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నంద్యాలజిల్లా బనగానపల్లె నియోజకవర్గం, కొలిమిగుండ్ల గ్రామంలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా అనుమతులు ఇచ్చి, ఇళ్ల స్థలాలు నిర్మించేందుకు సహకరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం తన నివాసంలో ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇళ్ల స్థలాల పంపిణీ, భూమి కొనుగోలు విషయాల్లో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని మంత్రి తెలిపారు. ఆర్డీఓ, ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో స్థాయి వరకు వైసీపీ పాలనలో ఇచ్చిన ఇళ్ల స్థలాల విషయంలో అక్రమాలకు తెరలేపారన్నారు. కొలిమిగుండ్లలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులు, వారిని ప్రోత్సహించిన ఉన్నత స్థాయి అధికారులపై తగిన విధంగా సమగ్ర విచారణ జరిపించి, తప్పు చేసిన అధికారి ఎంతటి స్థాయిలో ఉన్నా కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వీఆర్వో, సర్వే యర్‌పై చర్యలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం అవ్వదని, ఆ తప్పులు చేయించిన వారు నిందితులేనని, అలాంటి వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. త్వరితగతిన కొలిమిగుండ్ల ఇళ్ల స్థలాల అవకతవకలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, నిందితులను శిక్షించాలని తెలిపారు. కూటమి పాలనలో ఇలాంటి తప్పులకు ఆస్కారం లేదని, తప్పు చేసిన వారు ఎవరైనా శిక్షనుండి తప్పించుకోవడానికి వీల్లేదని మంత్రి హెచ్చరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 21, ఆగస్టు 2024

భారీ వర్షంతో కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బి.గిడ్డయ్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఈ నెల 19న రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం నియోజక వర్గలాలో వేదవతి, హంద్రీ, నదులు, వంకలు, వాగులు పొంగి పొర్ల డంతో వాటికి ఇరువైపుల ఉన్న భూములలో రైతులు వేసిన పత్తి, మిరప, ఉల్లి, వేరుశనగ, కంది పంటలు కొట్టుకుపోయాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించాలని రైతుల్ని ఆదు కోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు వేసిన పంటలు వర్షం లేక ఎండిపోతున్న సమయంలో వర్షం కోసం ఎదురు చూస్తున్నారని వర్షం వచ్చిందని కొంతమంది సంతోషం వ్యక్తం చేస్తున్నా, అతి భారీ వర్షం కురవడంతో వేదవతి, హంద్రీ నదులు పొంగిపొల్లడంతో పంట పొలాల్లో నీరు చేరి తీవ్ర నష్టం జరిగిందన్నారు. గంటల పాటు జనజీవనం ప్రధాన రహదారుల్లో స్తంభించిందన్నారు. నదులు వాగుల సమీపంలో భూములు ఉన్న రైతులు వేసిన పంటలు కొట్టుకుపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పంటలు వేయడానికి విత్తనాలు ఎరువులు సేద్యపు ఖర్చులకోసం భారీగా పెట్టుబడులు పెట్టారని, బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్నారని ఇలాంటి సమయంలో పంట కొట్టుకుపోవడంతో దిక్కుతోచక అలమటిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పంటలు వేసుకోవడానికి ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని, ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: పేద ప్రజలు నివాసముండే నగరపాలకలోని 20 వార్డు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ నగర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, రోడ్ల సౌకర్యం, ఇళ్లకు విద్యుత్ మీటర్లు,ఇంటి పన్ను వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నగరపాలక కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో పేదలు ఆందోళనకు దిగారు. నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ అంబేద్కర్ కాలనీలో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో ఏళ్లుగా జీవనాన్ని కొనసాగిస్తున్నారని పి.రామ కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఇక్కడి పేదలకు శాపంగా మారిందన్నారు. రోడ్లు, తాగు నీటి వసతి వంటి కనీస మౌలిక సదుపాయాలు కొరవడి పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ గృహాలకు ఇంటి పన్నులు వేయా లని పలు దఫాలుగా అధికారులకు మొరపెట్టుకున్న వినిపించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు. ఇళ్లకు విద్యుత్ మీటర్లు సైతం ఏర్పాటు చేయకపోవడంపై సంబంధిత అధికారులపై ఆయన మండిపడ్డారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి బిఆర్ అంబేద్కర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, లేనిపక్షంలో ఈ నెల 30 నుండి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపడతామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్ చిన్న రాముడుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ అంబేద్కర్ నగర్ కాలనీ శాఖ కార్యదర్శి వి.సత్యం, మల్లేశ్వరి, భీమిరెడ్డి, రాజేష్, స్వామి, ఆంజనేయులు, రాజేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు ఎం.కారన్న డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపల్లిలో సిపిఐ శాఖ సమావేశం సీనియర్ నాయకులు మద్దిలేటి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు నెలలు పూర్తయినా సూపర్ సిక్స్ పథకాల ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి గిడ్డయ్య గౌడ్, నాయకులు గోపాల్, హనుమంతు, రాకేష్, రామాంజనేయులు, పాండు, కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రోడ్డు పనులు ప్రారంభించాలి

విశాలాంధ్ర - ఆలూరు: నియోజవర్గ కేంద్రంలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాల ని సిపిఐ జిల్లా నాయ కుడు భూపేష్ కోరారు. మంగళ వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉన్న పంచాయత్రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉన్న కాలంలో ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం నుండి పత్తికొండ నియోజకవర్గంలో హెరాసూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.1.85 కోట్లు, మొలగవల్లి నుండి చిప్పగిరి మండలం నేమకల గ్రామం వరకు రూ.9 కోట్ల అంచనా రూపొందించి, నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆయా రోడ్ల నిర్మాణ పనులు సగానికిపైగా జరిగాయని, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ రోడ్ల నిర్మాణ పనులు అర్ధాంతంగా నిలిచిపోయాయి తెలిపారు. నిలిచిపోయిన రోడ్ల పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయకార్మిక సంఘం ఆలూరు మండల కార్యదర్శి రంగన్న, రైతు సంఘం తాలూకా కార్యదర్శి చంద్ర కాంత రెడ్డి, జగ్గు పులి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అసాధ్యమైందేదీ లేదు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక వెంకాయపల్లిలోని రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలకి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్, పొలిటీషియన్ జెడి లక్ష్మీనారాయణ విచ్చేశారు. కళాశాల యాజమాన్యం బీ.టెక్ మొదటి సంవత్సరం ఇంజనీరింగ్లో చేరిన విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో భాగంగా జేడీ లక్ష్మీనారాయణ సూచనలు, దిక్సూచిని తెలియజేశారు. జేడీ లక్ష్మీ నారాయణ మొదటి సంవత్సర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే అసాధ్యం కానిది ఏదీ లేదని, విద్యార్థులు ఈ నాలుగేళ్ల వ్యవధిలో మెదడుకు పదును పెట్టాలని సూచించారు. టెక్నాలజీని వాడుకోకుండా అది ఎలా వచ్చిందో దానిపై పరిశోధన చేయాలన్నారు. ఆకాశమే హద్దుగా జీవిత లక్ష్యాలను పెట్టుకొని వాటికోసం మొదటి సంవత్సరం నుండి కష్టపడేతత్వం పెంపొందించు కోవాలన్నారు. ప్రిన్సిపాల్ డా.కేతఈ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగినది.

ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ ట్రయల్ రన్ విజయవంతం

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ ట్రయల్ రన్ విజయవంతమైయింది. మంగళవారం కేజీబీవీ పంచలింగాలలో ట్రయల్ రన్ నిర్వహించారు. దాదాపు 85 శాతం హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ కేజీబీవీ పంచలింగాలని సందర్శించి పరిశీలించి, సంతృప్తి చెందారు. అనంతరం డిఈఓ మాట్లాడుతూ చిన్నచిన్న సాంకేతిక లోపాలు ఉన్నాయో వాటిని సవరించి షెడ్యూల్లో ఉన్న రెగ్యులర్ పరీక్షలు ఇంకా పగడ్బందీగా జరుపుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా నోడల్ ఆఫీసర్ ధనరాజు, మండల విద్యాశాఖ అధికారి మండల ఎంఐఎస్ సమన్వయ కర్త చంద్రశేఖర్ రాజు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులు ప్రజాప్రతినిధులు కారా..

విశాలాంధ్ర - తుగ్గలి: మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు కారా... అని ఎంపీపీ ఎర్ర నాగప్ప అధికారులను ప్రశ్నించారు. ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు ప్రోటోకాల్ను పాటించడం లేదని, మండల కేంద్రమైన తుగ్గలిలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సభాముఖంగా ఆయన అధికారులపై మండిపడ్డారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావడం లేదని, అటువంటి వారిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. మంగళ వారం రోజున మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కాని మండల స్థాయి అధికారులకు మెమోలు జారీచేయాలని ఎంపీడీవోకు ఆయన తెలియజేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని ఆయన తెలియజేశారు.గత రెండు నెలలుగా గ్రామంలోని గల వీధి దీపాల సమస్యలను,త్రాగునీటి సమస్యలను, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించలేక అధికారులు కాలం గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు. జియో మైసూరు సంస్థ వారు జొన్నగిరి గ్రామం గుండా నీటి పైపులైను పనులను చేపడుతున్నారని, దీనిపై అధికారులు స్పందించి పైపులైన్ ద్వారా జొన్నగిరి గ్రామానికి నీటి సరఫరా సౌకర్యాన్ని ఏర్పాటు చేయా లని ఆయన అధికారులకు తెలియజేశారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు, ప్రజలతో సమన్వయంగా చేసుకొని సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని ఎంపీపీ అధికారులకు సూచించారు.

కల్వర్టు మరమ్మత్తుతో రాకపోకలు ప్రారంభం

విశాలాంధ్ర -హొళగుంద : మండల కేంద్రంలోని బీసీ కాలనీలో కల్వర్టు దెబ్బతిని ఇనుప రాడ్లు బయటకు తేలి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించాయి. కల్వర్టుపై విద్యార్థులు, భక్తులు ప్రజలు రోజు రాకపోకలు చేశారు కల్వర్టు దెబ్బ తినిందంటూ విశాలాంధ్ర పత్రికలో ప్రచురించడంతో గ్రామ సర్పంచ్ చలువది రంగమ్మ, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ చర్యలు తీసుకుని కల్వర్టు మరమ్మత్తు చేయడంతో ప్రజల ప్రారంభమయ్యాయి. చీకటిలో కల్వర్టుపై లేచిన ఇనుప రోడ్ల వల్ల ఎందరికో దెబ్బలు తగిలాయని, కింద పడ్డ సంఘటనలు ఉన్నాయని కాలనీవాసులు తెలిపారు. కల్వర్టు మరమ్మతు చేయడంతో ఇక ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయిందని రాకపోకలకు అంతరాయం లేకుండా అయిందని గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. వైసీపీ నాయకుడు కోయిలతోట శేషప్ప ఉచితంగా ఇసుక, కంకర రాళ్లు ఇచ్చారని మిగిలింది. కల్వర్టు మరమ్మతు చేయడం పట్ల ప్రజలు వార్డు మెంబర్లకు, పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని, ఏమైనా సమ స్యలు ఉంటే అర్జీ రూపంలో ఇస్తే తప్పకుండా తెలియని తీసు కుంటామని సమస్యను పరిష్కరిస్తామని కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. కల్వర్టు మరమ్మతు పనులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ల సహకారంతో చేయడం జరిగింది అన్నారు.

కౌతాళంలో భారీ వర్షం

- పొంగిన వాగులు, వంకలు - కొట్టుకుపోయిన వంతెన

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : కౌతాళం మండలంలో గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురవడంతో వంకలు, వాగులు నిండుగా ప్రవహించాయి. రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం 66 మిల్లీమీటర్లు వర్షం కురిసినట్లు రికార్డు అయింది. వంకలు, వాగులు నిండుగా ప్రవహించడంతో రాకపోకలు స్తంభించి పోయాయి. దీంతో రైతులు, ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ముంపు ప్రాంతాలలో కొంత మేరకు పంటలు దెబ్బ తిన్న చాలా వరకు పంటలకు లాభం చేరుకుంది. దీంతో రైతులలో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

హంద్రీ నదిలో చిక్కుకున్న 12 మంది సురక్షితం

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని మంగళ వారం గంజహళ్లి సమీ పంలో కూలి పనుల కు వెళ్ళిన వారు తిరిగి వస్తుండగా ఒక్కసారిగా హంద్రీ వాగు నీరు రావడంతో వరద ఉధృతి పెరి గింది. దీంతో వాగు మధ్యలో 23 మంది కూలీలు చిక్కుకున్నారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు వాగు దగ్గరకు చేరుకొని తెప్పల సహాయంతో కూలీల దగ్గరకు చేరుకొని వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దీంతో గ్రామస్తులు అంత ఊపిరిపిలుచుకున్నారు. కూలీలందరూ సురక్షితంగా కాపాడిన పోలీసులను ప్రజల అభినందించారు.

26న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - తుగ్గలి: మండల కేంద్రంనందు ఆగస్టు 26న జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించుటకు పోలీసుల అనుమతి కోరుతూ తుగ్గలి కమిటీ సభ్యులు మంగళవారం రోజున ఎస్సై జమీర్ భాషను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తుగ్గలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త ఇందూ జ్ఞాన ధర్మ ప్రదాత, సంచలనాత్మక రచయిత,త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీ శ్వరులు వారి దివ్య ఆశీస్సులతో 26న శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను తుగ్గలి గ్రామంలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. పోలీసుల అనుమతి కోరగా, వారు సానుకూలంగా స్పందించి ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అల్లర్లు లేకుండా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసులు తుగ్గలి కమిటీ సభ్యులకు తెలియజేశారు. తుగ్గలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దోమల దినోత్సవంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక ఏ క్యాంప్ మం మంటీసోరి పాఠశాలలో విద్యార్థులకు దోమల దినోత్సవంపై అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటు చేశారు. వైద్యశాఖ జిల్లా ఉన్నతాధికారి డిఎంహెచ్వో డాక్టర్ ఎల్.భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు సూచనలు సలహాలు ఇచ్చారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. జిల్లా వైద్యాధికారి సలహాలతో విద్యార్థుల చేత ఉపాధ్యాయుల చేత ప్రతిజ్ఞ చేయించారు. వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రామా జ్యోతి, ఎ.నూకరాజు, సి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి అభివృద్ధికై మూడు గ్రామాల ఎంపిక

విశాలాంధ్ర-సి.బెళగల్: క్షేత్రస్థాయి గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు మండల పరిధిలోని మూడు గ్రామాలను ముడుమాల, కొత్తకోట, గుండ్రేవుల గ్రామాలు ఎంపికైనట్లు ఎంపీడీవో ఏసీ రాముడు తెలిపారు. మంగళవారం ఈఓఆర్డి సందీప్, క్షేత్రస్థాయి పరిశీలకులు నాగేశ్వర రావుల సమక్షంలో గ్రామాలలో నిలిచిన అభివృద్ధి, చేపట్టాల్సిన అభివృద్ధి, అందాల్సిన పథకాలు, సంక్షేమం అభ్యున్నతి వంటి వాటిపై చర్చలు చేపట్టారు. ఇక్కడే ఆ గ్రామాల అవసరాలను బట్టి నివేదికలు తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి పరిశీలకులు నాగేశ్వరరావు తోపాటు ఈఓఆర్డి సందీప్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - మద్దికెర : స్థానిక పోలీస్ స్టేషన్కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విజయ్ కుమార్కు మంగళవారం టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనంజయుడు యాదవ్, నాయకులు హృదయపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప్పర రంగయ్య, మాజీ ఎంపీటీసీ గంగన్న గారి రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి, బందెల ఆనంద్ కుమార్, మల్లికార్జున, సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ కక్షిదారులకు వీల్చైర్లు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : దివ్యాంగ కక్షిదారులకు మున్సిఫ్ కోర్టులో 10 వీల్చైర్లు తెప్పించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్ది తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీటిని తెప్పించినట్లు వారు తెలిపారు. దివ్యాంగ కక్షిదారులు వీటిని వినియోగించుకోవాలని వారు కోరారు.

పొంగి పొర్లిన వాగులు, వంకలు

విశాలాంధ్ర - ఆస్పరి: మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాల్లోని వీధుల్లోకి ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శివారున ఉన్న ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆస్పరి సమీపంలోనే నల్లవాగు, పుప్పాలదొడ్డి వంక పొంగిపొర్లడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హంద్రీ నది పొంగిపొర్లడంతో ముత్తుకూరు, పుటకలమర్రి, వలకొండ గ్రామాల రైతులు వేసిన పత్తి, వేరుశనగ, కంది తదితర పంట పొలాలు నీటి మునిగి తీవ్రంగా నష్టపోవడం జరిగింది. దీంతో నది పరివాహక ప్రాంత రైతులు తీవ్ర ఆవేదన చెందారు. హంద్రీ నది పొంగి పొల్లడం వలన చుట్టుపక్కల రైతుల పంట పొలాలు దాదాపుగా 2 వేల ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ అధికారి నరేంద్ర కుమార్ విలేకరులకు తెలిపారు. మండలంలో 64.8 ఎంఎం వర్షం నమోదైనట్లు ఏఎస్ఓ రామాంజనేయులు తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - సీపీఐ : సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఉరుకుందప్పలు డిమాండ్ చేశారు. మంగళవారం తాసిల్దార్ శివ శంకర్ నాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ హంద్రీ నది పొంగిపొర్లడంతో ముత్తుకూరు, పుట్టుకలమర్రి, వలగొండ గ్రామాల చుట్టుపక్కల రైతుల పంట పొలాలు నీటి మునిగి తీవ్రంగా నష్టం నష్టపోవడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు హనుమంతు, సిపిఐ నాయకులు రంగన్న, ఈశ్వర్, గోపాలు పాల్గొన్నారు.

తహసీల్దార్ సెలవుతో రైతులకు కష్టాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల తహసీల్దార్ శ్రీనాథ్ సెలవులో వెళ్లడంతో మండలంలోని వివిధ సమస్యలతో వచ్చే ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలానికి రెవెన్యూ అధికారులు కరువయ్యారని విమర్శించారు. మండలానికి రెగ్యులర్ తహసీల్దార్ ను నియమించినా రైతుల సమస్యలు పరిష్కారం కాకున్నాయని తెలిపారు. తహసీల్దార్ సెలవులో వెళ్లడంతో కార్యాలయంలో ఉన్న అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సచివాలయంలో ఇద్దరు వచ్చి ముగ్గురు క్యాంపుల పేరుతో విధులకు డుమ్మా కొడుతున్నారన్నారు. అధికారులు మాత్రం తహసీల్దార్ వస్తేనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని సిబ్బంది అంటున్నారని, కార్యాలయంలో మాత్రం ఒక్క పని కూడా రైతులకు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విధుల్లో ఉండే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పేద ప్రజల, రైతుల సమస్యలు తీర్చేది ఎవరన్నారు. సమయానికి తినడం తిరగడం తప్ప ప్రజలకు అధికారులు చేసిందేమి లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ కార్యాలయంలో ప్రజల, రైతుల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, వీరాంజనేయులు, రెక్కల గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-పత్తికొండ: మండలంలోని చిన్నహుల్తి, జూటూరు గ్రామాలలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు పత్తి, కంది, టమోట, వేరుశనగ పంటలు నీట మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. భారీ వర్షాలకు పత్తికొండ ఆదోని ప్రధాన రహదారిలో చిన్నహుల్తి దగ్గర పెద్ద వాగు వంక ఎక్కి పారడంతో బుధవారం మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోవడం జరిగింది. ఆదోని, ఎమ్మిగనూరు, బెంగళూరుకు వెళ్లే వాహనాలు రెండు కిలోమీటర్ల మేర వరకు నిలిచిపోవడం జరిగింది.

పంట పొలాలు నీట మునిగిన రైతులను ఆదుకోవాలి - బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి : ముంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాల రైతులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రైతులు వేరుశనగ, పత్తి, కంది, ఆముదం, ఉల్లి, సజ్జ, కొర్ర పంటలు సాగు చేయగా, పంట వేసిన 40-50 రోజులకు ఒక్కసారిగా భారీ వర్షాలకు వందలాది ఎకరాలలో పంటలు నీట మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు దేశానికి ప్రమాదకరం

విశాలాంధ్ర - ఆదోని : మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం మతతత్వ ప్రజా వ్యతిరేక విధానాలు దేశానికి ప్రమాదకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు అన్నారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో పార్టీ శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబీ నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె.అజయ్ బాబు సీనియర్ నాయకులు కె.లక్ష్మిరెడ్డి పట్టణ కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అతికష్టం మీద బిజెపి ప్రభుత్వం కూటమి సహకారంతో అధికారంలో కొనసాగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను లాభం చేకూర్చే పద్ధతిలో వ్యవహరిస్తుందని, పేద, బడుగు బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో విఫలం చెందిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను తక్షణమే అమలు పరచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వలన వర్షపు నీరు రోడ్లపై చేరి పట్టణంలో రోడ్లు శిథిల వ్యవస్థకు చేరుకున్నాయని ప్రభుత్వ అధికారులు జాగ్రత్తతో పాత ఓవర్ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజయ్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేష్, వెంకన్న, షేక్షావలి, సిపిఐ శాఖా కార్యదర్శులు ప్రజా సంఘాలనాయకులు కొత్తూరు ఈరన్న, సోమన్న నాగరాజు రవి శ్రీనివాసులు రమేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమితి సమావేశాలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నంలో జరిగే ఏఐటియుసి జాతీయ సమితి సమావేశాలను జయప్రదం చేయాలని జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏఐటీయూసీ నియోజకవర్గ సమితి సమావేశం అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, స్కీం వర్కర్లు, ఆశా, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం కార్మికులు, స్కావెంజర్స్ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్లపై జాతీయ సమితి సమావేశాలలో చర్చించి ఉద్యమాలకు సన్నద్ధం అవుదామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి యం.రంగన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు గుండు బాష, స్కావెంజర్స్ జిల్లా కార్యదర్శి సుంకమ్మ, ఆటో యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, పంచాయతీ కార్మిక సంఘం నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు, తోపుడు బండ్ల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలులోని గోకారి నగర్ నందు ఏకేఎంఎస్ కర్నూలు ఉమ్మడి జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. జిల్లా సహాయ కార్యదర్శి రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగరాజు మాట్లాడుతూ దేశానికి తిండి పెట్టే రైతన్నకు ప్రభుత్వ విధానాలు, ప్రకృతి వైపరీత్యాలతో, అతి వృష్టి అనావృష్టిలతో నిరంతరం నష్టపోతూనే ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జిల్లాలో వ్యాప్తంగా కరువు సహాయక పనులు చేపట్టాలని, వలసలు నివరించాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న చెరువులను నీటితో నింపి తాగు, సాగు నీరు అందించాలని కోరుతూ కౌన్సిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.కార్యక్రమంలో ఐఎఫ్టిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, వెంకప్ప, పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఖండ, మహేంద్ర బాబు, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి మణెమ్మ పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక : జిల్లా అధ్యక్షులుడా ఎస్.రాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా దొరపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.మల్లికార్జున, సహాయ కార్యదర్శిగా బి.వెంకటస్వామి, కోశాధికారిగా ఖాజామొహిద్దిన్, సభ్యులుగా యేసేబు, నాగేంద్రప్ప, జగదీష్, జయన్న, వీరేష్, శౌరప్ప, ఆనందరావు, రాజులను ఎన్నుకున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 21, ఆగష్టు 2024

డిస్టిల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తాం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్, డిస్టిల్ వాటర్ ప్లాంట్ లను సమకూరుస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ కమిటీ సమావేశము జరిగింది. ఈ సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాదరావు, వైద్యశాలలోని వివిధ విభాగాల అధిపతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవసరమైన పరికరాలు సమకూర్చుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు కల్పించాలిసిన త్రాగు నీరు, ప్రభుత్వము నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు, మందుల పంపిణీ తదితర సదుపాయాల గురించి కమిటీ సభ్యులైన వైద్యశాలలోని వివిధ శాఖల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ సెంట్రిఫ్యూజ్, డిస్టిల్ వాటర్ ప్లాంట్ లను సమకూరుస్తామని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని ఆస్పత్రి జిజిహెచ్ సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలను ఆరోగ్యశ్రీ నిధుల లభ్యతను బట్టి దశల వారీగా సమకూర్చు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని వివిధ సమస్యలను గూర్చి చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ధర్నా చేస్తున్న పిజీ విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

భారీ వర్షానికి పొంగి ప్రవహించిన మార్లమడకి వేదవతి నది

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది వేదావతి నదిపై భాగంలో భారీ వర్షం కురవడంతో వరద నీరు నదిలో ఉధృతంగా కాజు వేపై ప్రవహించడంతో ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రజల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. నదిలో దాదాపు పది అడుగుల మేర వరద నీరు భారీ శబ్దంతో పొంగి ప్రవహించాయి. వేదవతి నదిలో ఎవరు వెళ్లకుండా ఎస్సై బాల నరసింహులు పోలీసులను ఏర్పాటు చేశారు. నదిలో భారీ స్థాయిలో వరద నీరు ప్రవహించడం వల్ల ఎక్కడి వాహనాలు అక్కడే నిలబడి పోయాయి. భారీ వర్షం కురవడంతో వరి రైతులు ఆనందం తో ఉండగా మెట్ట ప్రాంతాల రైతులు ఆందోళనలో ఉన్నారు. విపరీతంగా వీచిన గాలికి చిన్న హ్యాట పాఠశాలలో చెట్టు విద్యుత్ స్తంభంపై విరిగిపడడంతో విద్యుత్ స్తంభం విరిగి పాఠశాల కాంపౌండ్ కూడా పై పడటంతో కాంపౌండ్ గోడ ధ్వంసం అయింది. పాత పోలీస్ స్టేషన్లో చెట్టు వేరుతో కూలిపోయింది. మండలంలో ఖరీఫ్ సీజన్లో 16 వేల రైతులు వివిధ పంటలను సాగు చేసుకోవాల్సి ఉండగా, ఇప్పటికే 12,862 హెక్టార్లో రైతులు పంటలను సాగు చేసుకున్నారన్నారు. మండలంలో వర్షం కురవడంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ తెలిపారు. మండలంలో ఆగస్టు నెల చివరి నాటికి సాధారణంగా 107 మిల్లీమీటర్ల వర్షం కురువాల్సి ఉండగా ఇప్పటికే 116.2 మిల్లీమీటర్ల అధిక వర్షం కురిసింది. మిగిలిన 10 రోజుల్లో వర్షం కురిస్తే అధిక వర్షపాతం నమోదు కావడంతో ఫైర్ దెబ్బ తినే అవకాశం ఎక్కువ ఉంది. బళ్ళారి, కంప్లీ, సిరుగుప్ప తదితర ప్రాంతాలకు అధిక చార్జీలు చెల్లించి ఆలూరు మీదుగా ప్రయాణించారు.

భారీ వర్షం వల్ల పంట నష్టం జరగలేదు : మండలంలో భారీ వర్షం కురిసింది అని పంటల దిగుబడికి ఎంతో అనుకూలమైందని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ అన్నారు. విశాలాంధ్రతో ఆయన మాట్లాడుతూ వర్షం వల్ల ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగలేదన్నారు. వీచిన గాలికి పత్తి కాయలు నెలకొరిగాయని దీనివల్ల ఏమి నష్టం జరగదని మళ్లీ ఫైర్లు యధావిధిగా నిలబడతాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు .

ఓటరుగా నమోదు చేయాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేందుకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని మండల తహసిల్దార్ విజయశ్రీ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సి.బెళగళ్‌లోని మండల అభివృద్ధి కార్యాలయంలో బీఎల్వోలతో తాసిల్దార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఎల్వోలు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పర్యటించి 18 సంవత్సరాలు పూర్తిగా నిండినప్రతి ఒక్కరిని గుర్తించి ఓటు హక్కు కొరకు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి వారికి ఓటు హక్కు కల్పించాలని ఆమె బిఎల్‌వోలకు సూచించారు. గ్రామాల్లో ఎవరైనా ఓటు హక్కు ఉండి గ్రామాల్లో లేని పక్షంలో వేరే గ్రామాల్లో నివసిస్తున్నట్లయితే అటువంటి వారిని గుర్తించి వారి ఓటు హక్కులను తొలగించాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా మృతి చెందిన వారిని గుర్తించి, అలాంటి వారి ఓట్లను తొలగిం చాలని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి, అన్ని గ్రామాల వీఆర్వోలు, బిఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అభినందన ప్రశంసా పత్రాలను అందుకున్న టీడీపీ సభ్యులు

విశాలాంధ్ర - నంద్యాల : టీడీపీ అఫీషియల్ యాప్ మన టీడీపీ యాప్‌ను విస్తృతంగా వినియోగించి పార్టీ సమాచారాన్ని, కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య పాత్ర పోషించి, ఈ యాప్‌లో లక్షకుపైగా పాయింట్లు సాధించిన నంద్యాల నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అభినందన ప్రశంస పత్రాలను పంపించడం జరిగింది. ఈ పత్రాలను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను మన టిడిపి ఆప్ ద్వారా విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించినందుకు, పార్టీ గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన ప్రతి ఒక్క టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తకు శుభాకాంక్షలు తెలిపారు.

రూరల్ సీఐని కలసిన కోఆప్షన్ సభ్యులు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.సురేష్ కుమార్ రెడ్డిని మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ సీఐ సురేష్ కుమార్ రెడ్డి గతంలో ఎస్ఐగా విధులు నిర్వహించరని ఎంతో శ్రద్ధతో ఎస్ఐగా విధులు నిర్వహించి గతంలో మన్ననలు పొందిన వ్యక్తి మళ్ళీ ఆత్మకూరు రూరల్ సీఐగా రావడం ఎంతో సహంతోషంగా ఉందని తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు మూర్తుజ, కలిముల్ల, షఫీవుల్ల, శంకర్, పార్వతీ, మక్బూల్, రంగస్వామి, నాయకులు మోమిన్ మునీర్ బాష, రఫీక్, శంషుర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన సదస్సు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ఐఎంఏ అనుబంధ విభాగం మిషన్ పింక్ హెల్త్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో కళాశాల విద్యార్థినులకు వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ రాణి, నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారిల నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో నెలసరి రుతుస్రావ సమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత జాగ్రత్తలు, రుతుస్రావ సమస్యలపై డాక్టర్ నెరవాటి అరుణకుమారి, కౌమార బాలికలలో అండాశయ సమస్యలపై డాక్టర్ పెసల సునీత, థైరాయిడ్ సమస్యలపై డాక్టర్ స్ఫూర్తి, బాలికలలో రక్తహీనత అంశంపై డాక్టర్ తనూజ, సోషల్ మీడియా ప్రభావం పై డాక్టర్ వసుధ రాణి, ఆపత్కర సమయంలో స్వీయ రక్షణ గురించి డాక్టర్ లక్ష్మీ సౌజన్య వివరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రగతి రెడ్డి, నంద్యాల మహిళా వైద్య విభాగం వైద్యులు డాక్టర్ నర్మదా, డాక్టర్ సుష్మ, కళాశాల మహిళా అధ్యాపకులు లలితా సరస్వతి, కృష్ణవేణి, రమణమ్మ, లక్ష్మీ ప్రసన్న అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన ముస్లిం జేఏసీ

విశాలాంధ్ర - నంద్యాల : నూతనంగా ఎన్నికైన నంద్యాల ముస్లిం జేఏసీ వ్యవస్థాపకులు ఎస్ఎండి అబులైస్, టిడిపి నాయకులు ఖలీల్, గౌరవ సలహాదారు అతావుల్ల ఖాన్, కోకన్వీనర్లు సామిల్ గఫార్, సద్దాం బ్లడ్‌ల ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని కలిసి వారికి, పర్యావరణ శోభకు మొక్కను ఇచ్చారు. వారు కలెక్టర్‌తో మాట్లాడుతూ నంద్యాలలో గత కొన్ని సంవత్సరాలుగా నంద్యాల ముస్లిం జేఏసీ సాధించిన విజయాలను వివరించారు. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత, పట్టణ జనాభా పెరిగిపోయి అనేక బ్యాంకులు, ఎల్ఐసి లాంటి సంస్థలు, పోస్టల్, రైల్వే, కేంద్ర వాణిజ్య పన్నుల విభాగాలలో పని చేసే ఉద్యోగస్తులు నంద్యాలలో స్థిరపడి ఉన్నారన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని కేంద్రీయ విద్యాలయ నంద్యాలలో నెలకొల్పేలా ప్రయత్నం చేయాలని కోరారు. ముస్లిం జేఏసీ కార్యవర్గ సభ్యులు ఎస్పీ అది రాజ్ సింగ్ రాణాను కలిసి ఆయనకు మొక్కను కానుకగా ఇచ్చి నంద్యాలలో క్రైమ్ న్యూస్ బాగా పెరిగి పోయిందని, క్రిమినల్స్, క్రైమ్ చేసి ఊరి చివర ఉన్న చిన్న రోడ్ల ద్వారా పారిపోతున్నారన్నారు. సీసీ టీవీ కెమెరాలు ఊరి బయట ఉండే చిన్న రోడ్లలో సహితం తప్పకుండా పెట్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోహినూర్ మహబూబ్ బాషా, మౌలానా అబ్దుస్ సలాం, సర్దార్, జాకీర్ అలీ ఖాన్, మార్కెట్ అర్షద్, అఫ్జల్, మహమ్మద్ హుస్సేన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆళ్ళగడ్డ రూరల్ సిఐ కంబగిరి రాముడు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో మండల పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి మట్కా, గ్యాంబ్లింగ్, జూదం లాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మట్కా, పేకాట, సారా విక్రయం తదితర అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే పోలీస్ చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో అసాంఘీక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐని కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కౌతాళం: పోలీస్ స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు తీసుకున్న అశోక్ కుమార్‌ను మంగళవారం కౌతాళం మండల ఎన్డీఏ నాయకులు మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప, క్లస్టర్ 2, జిల్లా రైతు కార్యదర్శి కోటేష్ గౌడ్, బాపురం శివ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల విషయంలో ఎటువంటి పక్షపాతం లేకుండా పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు భద్రత కల్పించాలని పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసే విధంగా మన కార్యకలాపాలు ఉంటాయని మండలంలో ప్రతి ఒక్కరూ సహకారం అందిచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, సిద్దు, మంజునాథ్, నీలకంఠ రెడ్డి, రఘురాం, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి మానవతా విలువలు కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కౌతాళం: ప్రతి వ్యక్తి జీవితంలో పరమాత్ముని ధ్యానిస్తూ మానవతా విలువలు సద్గుణాలు కలిగి ఉండాలని రక్షాబంధన్ ను పురస్కరించుకొని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయ కౌతాళం మండల పర్యవేక్షకురాలు అమృతేశ్వరి అన్నారు. మంగళవారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు రాఖీని కట్టి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి తన జీవితంలో మానవత్వం సద్గుణాలు అలవర్చుకోవాలంటే కొంత సమయాన్ని పరమాత్మునికి కేటాయించి పరమాత్ముని ధ్యాసలో ఉండాలన్నారు. కౌతాలంలోని మన కేంద్రానికి ఉపాధ్యాయ సిబ్బంది వచ్చి మెడిటేషన్ తరగతులు విని మీ యొక్క ఆలోచన విధానం ఆరోగ్యం, క్రమశిక్షణతోపాటు సమాజంలో మంచి మనిషిగా ఎదగడానికి అవకాశముంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, సెక్రెటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, జయలక్ష్మి భీమేష్, రాజు, విశ్వవిద్యాలయ సేవకులు బి.శేఖర్ అప్ప, బసవరాజు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షం వచ్చినా ఆ దారి చిత్తడి చిత్తడే

- చిన్నపాటి వర్షానికి కూడా నీరు ఆగుతున్న వైనం
- సమస్యకు పరిష్కారం ఏది అంటున్న వార్డు మెంబర్

విశాలాంధ్ర - నందవరం : పొనకలదిన్నె గ్రామంలోని ఐదో వార్డుకు సంబంధించి చిన్నపాటి వర్షం వస్తే నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఐదో వార్డ్ మెంబర్ దేవేంద్రమ్మ, కాలనీ వాసులు అవుకు ఈరన్న, ఉరుకుందమ్మలు అన్నారు. సోమవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే దారి మొత్తం వర్షపు నీటితో నిండిపోవడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నీరు నిలుస్తుందని పలుమార్లు సర్పంచ్‌కి విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఆ నీరు పారె దారి గుండా సర్పంచ్ అనుమతితో మేము వద్దు అన్న ఓ వ్యక్తికి మెట్లు కట్టుకోవడానికి అనుమతి ఇవ్వడంతో నీరు ఆగి మురుగునీటిగా అవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆ మురుగునీరు ఆగి తాము, తమ కుటుంబ సభ్యులంతా రోగాల బారిన పడుతున్నామని, గ్రామా సర్పంచ్ స్పందించకపోవడంతో, పంచాయతీ అధికారులైన స్పందించి, ఆ మెట్లను తొలగించాలని లేకపోతే సమస్యపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న సుంకన్న, నరసప్ప, పెద్దయ్య, విజయ లక్ష్మీ, నరసింహులు, గోపాల్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

సెబీ చీఫ్‌కు వ్యతిరేకంగా 22న కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర - జిల్లా పరిషత్ : సెబి చీఫ్ మాధురి పూరి బుచ్‌తో వ్యాపారవేత్త ఆదానితో వ్యాపార సంబంధాలు ఉన్నట్లు హిండేన్ బర్గ్ ఆరోపించిన దరిమిలా సెబి చీఫ్ రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఆదాని వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి) వేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలువైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు నిరసన కార్యక్రమం జరుగునని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పిసిసి, డిసిసి, సిసిసి సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులు అనుబంధ సంస్థలయిన ఐఎన్టీయూసీ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, ఎస్సి, ఎస్టి, బిసి, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, డాక్టర్ సెల్, హ్యూమన్ రైట్స్, లేబర్ సెల్, సేవాదళ్, కల్చరల్ సెల్, లీగల్ సెల్, కార్యకర్తలు అభిమానులు ఉదయం 10 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు రావలసిందిగా కోరుచున్నాము.

వర్షం కోసం కప్పల ఊరేగింపు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని కదిరిపురం తాండాలో వరుణ దేవుడు కరుణించి వర్షం కురవాలని కప్పల ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం తాండాలో ఇద్దరు మహిళలు కర్రను పట్టి కప్పలను కట్టి, వేపాకులు, పూలతో అలంకరించి ఊరేగింపు చేసారు. ఇంటింటికి వెళ్లి తిరుగుతూ బిందెలతో నీళ్ళు పోస్తూ వాన కురవాలి వాన దేవుడా అంటూ పాటలు ఆలపిస్తూ ప్రార్థించారు. అనంతరం గంగమ్మకు పూజ చేసి కప్పలను నీటిలో వదిలారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మద్దికెర : మండల కేంద్రమైన మద్దికెర ఎస్సీ కాలనీలో వ్యక్తి గత 6 సంవత్సరాల నుంచి మద్దికెర గ్రామములో ఉంటూ ఇక్కడే జీవిస్తూ ఉండేవాడని మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల మధ్య కాలంలో ఎస్సీ కాలనిలో మద్దికెర-గుంతకల్ రోడ్డు ప్రక్కన ఉన్న శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి గుడి ముందు పడుకున్న మనిషి పడుకున్నట్లు మరణించడం జరిగిందని ఎస్ఐ విజయ్ కుమార్ నాయక్ తెలియజేశారు.

ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - తుగ్గలి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధ్యక్షులు అద్దంకి ఎర్ర నాగప్ప ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలను ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రామకృష్ణ మాట్లాడుతూ ఈనెల 23 నుండి గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తామని, గ్రామ సభలలో పనులకు సంబంధించిన వివరాలను అందజేయాలని ఆయన తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ముగిశాయని తెలియజేశారు. మండలంలో 41 మంది టీచర్ల కొరత ఉందని డీఎస్సీ ద్వారా వాటిని భర్తీ చేస్తామని తెలియజేశారు. 90శాతం మేరా నాడు-నేడు పనులు పూర్తయ్యాయని ఆయన తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నందు సాధారణ వర్షపాతం నమోదయిందని, ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. క్రాప్ బుకింగ్ చేసిన రైతులకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల ఎందు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వర్షాకాల సమయంలో చాలామంది ప్రజలు పాముకాటుకు గురవుతున్నారని, పాము కాటుకు సంబంధించిన టీకాల ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులో ఉంటాయని, ప్రజలు దీనిని వినియోగించు కోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్లు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలియజేశారు.పశువైద్యాధికారిని ప్రణీత మాట్లాడుతూ ఆగస్టు నెల చివరి వరకు పశువులకు గాలికుంటు వ్యాధి ఇంజక్షన్లను ఉచితంగా వేస్తారని, దీనిని రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు. తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ స్పందనలో వచ్చే రైతులు సమస్యలను త్వరగా తగతిన పరిష్కరించాలని ఆయన తెలియజేశారు. ఎంపీపీ ఎర్ర నాగప్ప, జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపీపీ మల్లికార్జున, ఎంపీడీవో సావిత్రి,ఏవో నాగమ్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రామ్ బ్రహ్మం, ఏపీఎం రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, రామాంజ నేయులు పాల్గొన్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సారథి రాజీవ్ గాంధీ

విశాలాంధ్ర - కర్నూలు : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సారథి స్వర్గీయ రాజీవ్ గాంధి గారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు కొనియాడారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కంప్యూటర్, సాంకేతిక టెలీ కమ్యూనికేషన్ల రంగంలో ఆధునిక ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో కొత్తపుంతలు తొక్కిన భారత్ ఇవాళ ఆ ఫలితాలను భారత జాతి ఆస్వాదిస్తుందంటే, నేటి సమాజంలో ప్రతి ఒక్కరికి సెల్ ఫోన్లు అందుబాటులోనికి వచ్చిందంటే అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ కృషి అన్నారు. ప్రపంచమంతా కంప్యూటర్ యుగంలో దూసుకుపోతున్న వేళ మన దేశంలోనూ సాంకేతిక విప్లవం రావాలని దేశానికి మొట్టమొదటి కంప్యూటర్ ఇవ్వడమే కాకుండా ఆ రంగంలో నూతన శకానికి రాజీవ్ గాంధీ బాటలు వేశారన్నారు. సైనిక దళాలకు అత్యాధునిక ఆయుధాలు సమకూర్చాలని ఎంతో తపన పడ్డారని మన దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు ఆయన చేసిన ప్రయత్నాన్ని మేధావులు సైతం ప్రశంసించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ, పీసీసీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ జిలాని బాష, కోఆర్డినేషన్ చైర్మన్ అనంత రత్నం, డిసిసి ఉపాధ్యక్షులు బి.బతుకన్న, రియాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, సయ్యద్ నవీద్, ఎన్ చంద్రశేఖర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మిరప నాట్లు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: గత ఏడాది ఖరిఫ్ సీజన్లో మిరప సాగు చేసిన రైతులకు బాగా కలిసి వచ్చింది. ఈ ఏడాది ఇప్పటి వరకు పదునైన వర్షం కురవలేదు. మంగళవారం తెల్లవారు జామున ఒక మోస్తారు వర్షం కురిసింది. 34 మి.మీ. వర్షపాతం నమోదయింది. శ్రీశైలం, వెలుగోడు, అవుకు రిజర్వాయర్లలో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి కుందూనదికి 20 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. దీంతో నది తీరం వెంట ఉన్న అల్లూరు, మాయలూరు, రూపనగుడి, ఇంజేడు, ఉయ్యాలవాడ, పెద్దయమ్మనూరు, బోడెమ్మనూరు, తదితర గ్రామాల్లో రైతులు మిరప నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. గత ఏడాది మండలంలో 1500 ఎకరాల్లో మిరప పంట సాగు చేశారు. ఎకరాకు 20 నుండి 25 క్వింటాళ్ల దిగుబడులు వచ్చాయి. అప్పట్లో క్వింటా మార్కెట్లో రూ. 25 వేల వరకు ధర పలికింది. పెట్టుబడులు పోను ఎకరాకు రూ. 2 లక్షలకు పైగా రైతులకు ఆదాయం సమకూరింది. దీంతో ఈ ఏడాది కూడా రైతులు మిరప పంటపై ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో మిరప దిగుబడుల ధర తగ్గింది. అయితే పంట దిగుబడులు వచ్చే సమయానికి ధర పెరుగుతుందన్న ఆశతో రైతులు మిరప పంట సాగు చేస్తున్నారు.

విద్యార్థులు విద్యలో రాణించాలి

విశాలాంధ్ర - హెూళగుంద: మండలంలోని పెద్దగోని హాల్, హెబ్బటం పాఠశాలలో మంగళవారం ఆదోని రోటరీ క్లబ్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అర్థం చేసుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించండి

విశాలాంధ్ర - నంద్యాల: ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో 100 రోజుల ప్రణాళిక అమలు తీరుపై ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్ తదితర ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రాధాన్యత కార్య క్రమాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి నిర్ణీత కాలపరిమితిలోగా నాణ్యతతో పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉంటే అన్ని కేటగిరీల సిబ్బంది కలిపి 20,000 మంది పనిచేస్తున్నామని, ఎవరికీ లేని అవకాశం మనకు వచ్చిందని, ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకుని జాగ్రత్తగా, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. అప్పగించిన పనులను అంకెల గారడిగా కాకుండా నాణ్యతతో సమర్థవంతంగా నిర్వహించి ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకోవాలన్నారు. జిల్లాలో అపారమైన వనరులున్నాయని వాటిని సమర్థవంతంగా వినియోగించుకొని జిల్లాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మండలంలో జరిగే ప్రతి యాక్టివిటీ ఎంపీడీఓల ద్వారానే జరగాలని ప్రజల అవసరాలను గుర్తించి వంద రోజుల ప్రణాళికలో చేపట్టిన అంశాలపై పూర్తి స్థాయి దృష్టి సారించాలన్నారు. ప్రతి ఏపీవో ఉదయం ఆరున్నర గంటలకు ఫీల్డ్ లో ఉంటూ పని కావాలని అడిగిన వారందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్యాపిలి, బేతంచెర్ల, బండి ఆత్మకూరు మండలాలు పనితీరు 60 శాతం ఉందని ఇంకా మెరుగుపరుచుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి క్షేత్రస్థాయి అధికారి ఎంతో కష్టపడితే తప్ప యావరేజ్ రేట్ రాదని చాలా కష్టపడాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా లోన్ మేళాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుటకు ఏవిధంగా అయితే జాబ్ మేళాలు నిర్వహిస్తామో, అదే తరహాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ఎమ్ఎస్ఎమ్ఈలకు సంబంధించిన లోన్ మేళాలను ఏర్పాటు చేయాలని ఎల్డిఎమ్‌ను కలెక్టర్ ఆదేశించారు. వొకేషనల్ కోర్సు, బిటెక్ చదువుతున్న విద్యార్థులలో స్టార్ట్ అప్ బిజినెస్ చేయాలనే ఆసక్తి ఉన్న వారికి స్టార్ట్ అప్ బిజినెస్ చేయడం ద్వారా ప్రభుత్వం నుండి ఎలాంటి రాయితీలు వస్తాయి అనే అంశం మీద పబ్లిసిటీ క్యాంపెయిన్ చేయాలన్నారు. విధంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే వారికి అవగాహన కల్పించే విధంగా ఎస్‌ఓపిని తయారు చేయాలని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు. వలసలు నివారించేందుకు పశ్చిమ ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎమ్‌ఈ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను నిర్దేశిత గడువు లోపు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులకి ఆదేశాలు జారీ చేయాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఆదేశించారు. రిజెక్ట్ చేసిన దరఖాస్తులను కారణాలను తెలుసుకునేందుకు డిఐఈపిసి సమా వేశాన్ని మూడు నెలలకు ఒకసారి కాకుండా నెలకు ఒకసారి నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.